**THIPPINENI RAMADASAPPA NAIDU**
Senior Freelance Journalist & Writer
President : Legal Services Rights Protection
Chairman : MASDMSCS Ltd. (Regd No. MSCS/CR/1273/2017)
President : All India Farmers Welfare Association,
(Regd. No. S/233/Dist. South 2017)
President, Modi Fans Association
Former Media Incharge, Andhra Pradesh Bar Council
Former Publicity Member, Telangana Human Rights Commission

# 15/A,3-4-757/22, APHB Building,
Near Raghavendra Swamy Temple,
Barkatpura, Hyderabad.
Telangana - 500 027.
Mobile : 8498055695 (only SMS)
**ramadasappanaidu@gmail.com**
**masdmscs1273@gmail.com**

హైదరాబాద్
14-09-2022

# జయహో సి.వి.ఆనంద్ గారూ....

గౌరవనీయులైన హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ శ్రీ సి.వి. ఆనంద్ గారికి నమస్కారం.

విషయం : మా ఫిర్యాదును సి.సి.ఎస్. నందు రిజిష్టర్ చేయించి విచారించుట గురించి

మహాశయా! 2007 - 2008 సంవత్సరముల మధ్య విజయవాడ పోలీస్ కమీషనర్‌గా.... నాటి ఓ టి.వి. యాంకర్ హత్యను ఛేధించి మొత్తం బెజవాడ నగరాన్ని ప్రక్షాళన చేసిన విషయం గురించి, 2012-2013 ల మధ్య సైబరాబాద్ కమీషనర్‌గా అభయ ఘటన పట్ల వెంటనే స్పందించి 40 రోజులలోనే నిందుతునికి శిక్ష వేయించిన విషయం గురించి నేటికీ ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా తమరు హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్‌గా వచ్చిన తరువాత గడిచిన 9 నెలలలో ప్రధానమంత్రి బహిరంగసభను ఇతరత్రా సున్నితమైన కార్యక్రమాలను విజయవంతం చేయడమే కాకుండా తాజాగా నయీం అనుచరుడైన శేషన్నను అరెస్ట్ చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది. కాగా.... **మా ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్** కు సంబంధించిన 2 కార్యాలయాలను సరిగ్గా 11 నెలల కిందట ఇదే రోజు (28-10-2021) సర్చ్ వారంట్ పేరుతో సీజ్ చేసి కోట్లాది రూపాయల డాక్యుమెంట్లను, బాండ్లను నల్లకుంట, కాచిగూడ , చిక్కడపల్లి పోలీసులు తీసుకెళ్ళారు. ఇంకా చెప్పాలంటే దొంగలించారు. ఈ కుట్ర వెనుక బడాబాబులు ఉన్నందున కింది స్థాయి పోలీసులు ఆ ప్రముఖులకు పాలేర్లుగా వ్యవహరించారు. అందుకే అసులు దోషులను శిక్షించడానికి నేను సి.సి.ఎస్. నందు 23-06-2022న ఫిర్యాదు చేశాను. ఈ విషయాన్ని ఆ మధ్యనే తమ దృష్టికి తీసుకొచ్చాను. ఆ తరువాత తాజాగా 23-09-2022న మళ్ళీ తమకు లేఖ రాశాను. సి.సి.ఎస్‌కు ఇచ్చిన ఫిర్యాదు లేఖను మళ్ళీ ఇందు జతచేయడమైనది. కావున తప్పనిసరిగా సి.సి.ఎస్. నందు నా ఫిర్యాదు మేర ఎఫ్.ఐ.ఆర్. చేయించి తమరు మరో చారిత్రక నిర్ణయానికి శ్రీకారం పలకాలని కోరడమైనది.

భవదీయ
**తిప్పినేని రామదాసప్పనాయుడు**

హైదరాబాద్
**23-06-2022**

**గౌరవనీయులైన హైదరాబాద్ సి.సి.ఎస్. డీసీపి గారికి నమస్కారం.**

విషయం : అక్రమంగా మా సొసైటీ కార్యాలయాలను సీజ్ చేసిన పోలీసుల మీద వారిని తెరవెనుక ఆడించిన ప్రముఖుల మీద చర్య తీసుకోవడం గురించి.

ooo

**నిందితుల వివరాలు :** (1) జి.జైపాల్‌యాదవ్, కల్వకుర్తి ఎమ్మెల్యే, హైదరాబాద్. (2) జస్టిస్ బి.చంద్రకుమార్, ఉమ్మడి హైకోర్ట్ పూర్వపు న్యాయమూర్తి, హైదరాబాద్. (3) జస్టిస్ జి.చంద్రయ్య, ఛైర్మన్, తెలంగాణ మానవహక్కుల కమీషన్, హైదరాబాద్. (4) ఎన్.ఆనందరావు, జ్యుడీషియల్ మెంబర్, తెలంగాణ మానవహక్కుల కమీషన్, హైదరాబాద్. (5) ఎన్.సత్యనారాయణమూర్తి, మెగా వైన్స్ యజమాని & లోకల్ రౌడీ మరియు కబ్జాదారుడు, నల్లకుంట మార్కెట్, హైదరాబాద్. (6) కె.నర్సింహా, బాగ్‌లింగంపల్లి సాక్షి కంట్రిబ్యూటర్ & ముద్ర సొసైటీ వైస్ ఛైర్మన్ (7) ఆకుల శ్రీనివాస్, కాచిగూడ ఏసీపి, (8) సి.హెచ్.శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపి, (9) శివశంకరరావు చిక్కడపల్లి మాజీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, (10) ఎం.డి. హబీబుల్లాఖాన్, కాచిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, (11) మొగిలిచెర్ల రవి, నల్లకుంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్, (12) సి.హెచ్.శ్రీనివాసుల రెడ్డి, చిక్కడపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్. (13) కె.రామిరెడ్డి, బంజారాహిల్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్, (14) పి.శివచంద్ర, మాజీ బంజారాహిల్స్ సి.ఐ, (15) ఎం.సుదర్శన్, బంజారాహిల్స్ ఏసీపి. (16) జూపల్లి రామేశ్వరరావు, టీవి-9 ఛానల్ ఛైర్మన్, టీవీ -9 కార్యాలయం, బంజారాహిల్స్, హైదరాబాద్. (17) ఎస్.సుధాకర్, కాచిగూడ మాజీ ఏసీపి (18) వకుళాభరణం కృష్ణమోహనరావు, తెలంగాణ బీసీ కమీషన్ ఛైర్మన్, (19) గొల్లపల్లి నరేష్, బ్లాక్‌మెయిల్ యూట్యూబర్ & నీలిచిత్రాల లోఫర్, 81213 53555 కేరాఫ్: బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ (20) ఎ.నిశాంత్ (9010143580), (21) బి.శ్రీకాంత్ (9502582338), (22) పి.శ్రీకాంత్ (9494486655), (23) పి.శ్రీనివాస్ (9949760960), (24) పి.నాగరాజు (9912210353), (25) బి.కిరణ్ (7013112529), (26) కె.రాజకుమార్ రెడ్డి (రాజిరెడ్డి) (9652592177) (27) ఎం.సతీష్ ముదిరాజ్, ఆదాబ్ హైదరాబాద్ పత్రిక రిపోర్టర్, (28) వీరమల్ల సత్యం, ఎడిటర్, ఆదాబ్ హైదరాబాద్ పత్రిక. (20 నుంచి 26 వరకు గల నిందితులు ముద్ర జోనల్ మేనేజర్లు. వీరందరూ నల్లకుంట సి.ఐ. మొగిలిచెర్ల రవి సంరక్షణలో వున్నారు.) మరియు 16 మంది ముద్ర బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను నిందితులుగా పేర్కొనడమైనది. వీరందరి సమాచారం నల్లకుంట సి.ఐ. మొగిలిచెర్ల రవి దగ్గర వుంది.

మహాశయా ! నేను 30 సంవత్సరముల నుంచి జర్నలిస్ట్‌గా, రైటర్‌గా కొనసాగుతున్నాను. జర్నలిస్ట్‌గా, రైటర్‌గా నా స్థాయి ఏమిటో ఇందు మీకు పంపిన పుస్తకం నిదర్శనం. కాగా..ఐదు సంవత్సరముల కిందట కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఏర్పడిన **ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్**కు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాను. నాలుగు సంవత్సరములు ఈ సొసైటీ దేదీప్యమానంగా ఓ వెలుగు వెలిగింది. ఐదవ సంవత్సరంలో కరోనా ప్రభావంతో పాటు సొసైటీ నందలి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల, జోనల్ మేనేజర్ల అవినీతి వల్ల కొంతమేర ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. మా సొసైటీకి ప్రారంభంలోనే స్పెషల్ గ్లామర్ రావడంతో అనేక కుల సంఘాలు, ఉస్మానియా విశ్వవిద్యాలయం సంఘాలు, రాజకీయ పార్టీల సంఘాలు అనేక విధాలుగా ఉద్యోగాల కొరకు, ఋణాల కొరకు, విరాళాల కొరకు తరచూ బ్లాక్‌మెయిల్ చేస్తూ వచ్చారు. ఈ బ్లాక్‌మెయిల్ నుంచి రక్షణ కొరకు ఇటు పోలీస్ కమీషనర్‌ను, అటు డీజీపీని అనేకసార్లు బ్రతిమిలాడాము. పైగా స్థానిక పోలీసులు మాది ఆర్థిక సంస్థకదా! అనే కోణంతో నెల మామూళ్లు అడిగారు. వీటిని ఇవ్వడానికి మేము విముఖత వ్యక్తం చేశాము. ఈ నేపథ్యంలో నిధులు దుర్వినియోగం చేసిన ఉద్యోగి కొర్ర రాజేష్ 2020 ఫిబ్రవరిలో ఇచ్చిన ఫిర్యాదును ఆసరాగా తీసుకొని ఎటువంటి నోటీస్‌లు ఇవ్వకుండా ఎడాపెడా మూడునాలుగు కేసులు రిజిష్టర్ చేసి గోప్యంగా వుంచి నాంపల్లి క్రిమినల్ కోర్ట్ నుంచి సర్చ్ వారెంట్ తీసుకొచ్చి 28-10-2021న మా కార్యాలయాలను సీజ్ చేసి కార్యాలయాలనందలి వెయ్యి మంది ఉద్యోగుల ఒరిజినల్ టెన్త్ క్లాస్ మెమోలను, కస్టమర్ల బాండ్లను ఇంకా విలువైన డాక్యుమెంట్లను, కంప్యూటర్ల హార్డ్ డిస్క్‌లను పోలీసులు తీసుకెళ్లి బ్యాంక్ అకౌంట్లను కూడా సీజ్ చేశారు. ఇలాగే... కార్యాలయంలో వున్న కోటి రూపాయల నగదును సైతం దొంగలించారు. పంచనామా నివేదికలో పైన తెలిపిన మెమోలను, డాక్యుమెంట్లను కనబరిచారు. నగదు విషయం ప్రస్తావించలేదు. ఇలా.. పోలీసులు చట్ట వ్యతిరేకంగా వ్యవహరించడమే కాకుండా రౌడీల అవతారం ఎత్తి బాగ్‌లింగంపల్లిలో నేను కాపురముంటున్న నా స్వంత ఆస్తి అయిన ఫ్లాట్‌కు (Flat No.10, MIG-II, APHB Building, Baghlingampally, Hyderabad,Telangana - 500 044.) సంబంధించి నేను నా కుటుంబ సభ్యులతో వేరే చోట వున్న సమయంలో 09-11-2021న అర్ధరాత్రి పూట తాళాలు పగులగొట్టి అందులో వున్న ఐదు లక్షల నగదును, కోట్లాది రూపాయల విలువైన డాక్యుమెంట్లను దొంగలించారు. ఆ ఇంట్లో మా సొసైటీనందు వైస్ ఛైర్మన్‌గా కొనసాగి సొసైటీ నిధులను దుర్వినియోగం చేసిన కె.నర్సింహ్మా దంపతులను పోలీసులే కాపురం పెట్టించారు. నేను లేనప్పుడు నా ఫ్లాట్‌లోకి అక్రమంగా వెళ్లారని చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా... సాదా సీదా ట్రెస్పాస్ సెక్షన్లతో నర్సింహా & అదర్స్

(contd...pg.2)

అంటూ ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు. మా కార్యాలయాలు సీజ్ చేసిన మరుసటిరోజే నేనే స్వచ్ఛందంగా 29-10-2021న నల్లకుంట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాను. నన్ను అరెస్ట్ చేయండని కోరాను. మూడు రోజులు విచారించారు. ఆ తరువాత నేనిచ్చిన సమాచారం మేరకు మా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను, సొసైటీ సొమ్ము మెక్కిన ప్రముఖులను, సొసైటీ నిధులు కాజేసిన సొసైటీ జోనల్ మేనేజర్లను కూడా విచారించి ఆ తరువాత అందరినీ అరెస్ట్ చేస్తామని తెలిపారు. ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు విచారణ పూర్తి చేయలేదు. మా కార్యాలయాలు తిరిగి ప్రారంభించడానికి అనుమతి ఇచ్చినచో కస్టమర్లకు చెల్లించవలసిన సొమ్ము తిరిగి చెల్లించడానికి సిద్ధంగా వున్నాము. ఇలాగే... మా సొసైటీకి రావలసిన బాకీలను వసూలు చేసుకోవలసి వుంది. సొసైటీకి సంబంధించిన ఆస్తులను అభివృద్ధి చేయవలసి వుంది. ఉద్యోగులకు సంబంధించిన టెన్త్ క్లాస్ మెమోలు కావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అనేక ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చినందున వారికి ఆ మెమోలు చాలా అవసరం వుంది. మొత్తం మీద తెలంగాణ ప్రభుత్వం నందలి అనేకమంది ప్రముఖులు మాకు రాసిన లేఖలు మరియు మా సొసైటీ సొమ్ము మెక్కిన ఇతర ఆధారాలు పోలీసులు స్వాధీనం చేసుకొని వారికివ్వడం కోసమే మా కార్యాలయాలను సీజ్ చేశారు. ముందు జాగ్రత్తలో భాగంగా ఈ ఆధారాలను వేరే చోట దాచిపెట్టినందున ఇప్పుడు పైన తెలిపిన ప్రముఖుల గుట్టురట్టవుతుందని నన్ను కిరాయి హంతకుల చేత చంపించడానికి ప్రయత్నిస్తున్నారు. నా వెంట బలమైన సైన్యం వుందని, నాలో జర్నలిస్ట్‌గా, రైటర్‌గా మంచి విషయ పరిజ్ఞానం వుందని తెలంగాణ మానవహక్కుల కమీషన్ ఛైర్మన్ చంద్రయ్య, మెంబర్ ఆనందరావు కమీషన్‌కు ప్రచార సభ్యునిగా నియమించారు. అయితే మానవహక్కుల కమీషన్ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పది లక్షలు విరాళం అడిగారు. ఇందులో నాలుగు లక్షలు చంద్రయ్య కుమారుని అకౌంట్‌కు సొసైటీ అకౌంట్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేశాము. లక్ష రూపాయలు సొసైటీ పేరున చెక్కు నేరుగా చంద్రయ్యగారికి ఇచ్చాము. ఐదు లక్షలు నగదు హక్కుల కమీషన్ ఉద్యోగి అయిన నాగరాజుకు అందజేశాము. అయితే ఈ పది లక్షలను అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా చంద్రయ్య, ఆనందరావులు స్వంత అవసరాలకు వాడుకున్నారు. ఇందుకు నేను అభ్యంతరం వ్యక్తం చేయడంతో మా మధ్య అభిప్రాయ భేధాలు వచ్చాయి. ఇలాగే.. మాకు న్యాయసలహాదారులుగా ఉచితంగా సేవలు అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతినెలా యాభై వేల రూపాయల ప్రకారం ఓ చిట్టీ కోసమని జస్టిస్ బి.చంద్రకుమార్ 20 లక్షల వరకు తీసుకున్నారు. మధ్యలో సంక్షేమ కార్యక్రమాల విరాళాల పేరుతో, చేతిబదుళ్ల పేరుతో బాగా మెక్కారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సొసైటీకి గౌరవ సలహాదారులుగా సేవలు అందించడానికి ముందుకు వచ్చారు. వీరి కుమార్తె జి.జ్యోతి మొదట రీజనల్ మేనేజర్‌గా ఆ తరువాత బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. అల్లుడు ప్రసాద్ కొన్ని రోజులు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా కొనసాగారు. ఈ ఎమ్మెల్యే కుటుంబం నుంచి సొసైటీకి ఐదు కోట్లు రావలసి వుంది. ఇటువంటి ప్రముఖులైన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జస్టిస్ బి.చంద్రకుమార్, జస్టిస్ జి.చంద్రయ్య, హెచ్.ఆర్.సి. మెంబర్ ఆనందరావు, తెలంగాణ బీసీ కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు సొసైటీకి ఇవ్వవలసిన సొమ్మును ఎగురగొట్టడానికి పన్నిన కుట్రలో భాగంగా వారి కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ ప్రకారం పోలీసులు మా కార్యాలయాలను సీజ్ చేశారు. ఇందుకు సంబంధించిన అన్ని రకాల ఆధారాలను ఇందు జత చేయడమైనది. ముఖ్యంగా మా సొసైటీ అకౌంట్ నుంచి జస్టిస్ చంద్రకుమార్, జస్టిస్ జి.చంద్రయ్య కుమారుడైన జి.ప్రశాంత్ అకౌంట్‌కు పంపిన కౌంటర్ స్లిప్పులు కూడా జత చేయడమైనది. నల్లకుంట పోలీసులు సీజ్ చేసిన కేసుకు సంబంధించిన సీడీ ఫైల్‌ను మరియు మా సొసైటీకి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను, బైలాస్‌ను కూడా ఇందు జతచేయడమైనది.

**నోట్ :** సార్ ! నా ఈ ఫిర్యాదు మీద వెంటనే ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించాలని కోరడమైనది. నన్ను ఇంటరాగేషన్ చేసే సమయంలో మీకు ఇందుకు సంబంధించిన ఒరిజినల్ ఆధారాలను చూపించగలను. 05-07-2022లోగా తమరు ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయని పక్షంలో నేను కోర్టు నందు ప్రైవేట్ కంప్లైంట్ వేయగలను అని తమకు సవినయంగా తెలియజేయడమైనది.

భవదీయ

తిప్పినేని రామదాసప్పనాయుడు
ఛైర్మన్, ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్
మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
9133229085
masdmscs1273@gmail.com

From :

**THIPPINENI RAMADASAPPA NAIDU**
Chairman, MASDMSCS,
# 15/A, 3-4-757/22, APHB Building,
Near Raghavendra Swamy Temple,
Barkatpura, Hyderabad,
Telangana - 500 027.